క్లుప్తంగా

అక్షరాస్యతపై సర్వే



మోర్తాడ్: మోర్తాడ్‌లో గురువారం జాతీయ సేవా పథకం విద్యార్థులు అక్షరాస్యత సర్వే నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా అక్షరాస్యత శాతం ఎంత ఉంది, ఎంత మంది చదువును మధ్యలో ఆపేశారు అనే అంశాలపై విద్యార్థులు సర్వేలో తెలుసుకున్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా ఈ అక్షరాస్యత సర్వేను నిర్వహించారని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి భూపతి తెలిపారు.

చెక్కుల అందజేత



వేల్పూర్: కొత్తపల్లి(ఎన్) గ్రామంలో గురువారం ఇద్దరికి సీఎం సహాయనిధి చెక్కులను, ఒకరికి షాదీముబారక్ చెక్కును స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరె నితీష్ కుమార్, ఉప సర్పంచ్ లింబాద్రిగౌడ్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బాల్కొండ: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ బూస సునీత ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాహబ్, బీఆర్‌ఎస్ నాయకులు లింగాగౌడ్, వెంకటేశ్, విద్యాసాగర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం

కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్ సర్పంచ్ ఏనుగు పద్మ, ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్‌లను గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రామానికి జిల్లా స్థాయిలో సుపరిపాలన విభాగంలో జాతీయ పంచాయతీరాజ్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీడీసీ అధ్యక్షుడు లావుడ్య వసంత్, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఏనుగు గంగారాం పాల్గొన్నారు.

మజ్జిగ వితరణ



బోధన్‌టౌన్(బోధన్): శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణానికి వచ్చిన భక్తుల కోసం ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ సతీమణి అయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ వితరణ నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం 1200 లీటర్ల మజ్జిగను అంజేశారు. పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, శివాలయం కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్, నాయకులు మధు, శంకర్, సాగర్, ప్రవీన్ యాదవ్ ఉన్నారు.

సన్యాసి దీక్ష దివాస్



రుద్రూర్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య నగరేశ్వర ఆలయంలో గురువారం యోగ గురువు, పతంజలి యోగ వ్యవస్థాపకులు స్వామి రాందేవ్ మహరాజ్ 29వ సన్యాసి దీక్ష పురస్కరించుకుని యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు మహాజన్ విశ్వనాథ్ మాట్లాడుతూ...1995లో స్వామి రాందేవ్ సన్యాస దీక్ష తీసుకున్నారని, దేశ ప్రజల ఆరోగ్యం కోసం పలు ఆయుర్వేద ఉత్పత్తులు ప్రారంభించారని తెలిపారు. యోగ ద్వారా ఆరోగ్యవంతులను చేస్తున్నారని అన్నారు. గురువారం హరిద్వార్‌లో 125 మందికి సన్యాసి దీక్ష తీసుకున్నారని వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీ నర్సయ్య, పుట్టి శ్రీనివాస్, గెంటీల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పాతంగల్ విండో మహాజన సభ

రుద్రూర్: పాతంగల్ విశాల సహకార సంఘం మహాజన సభ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు విండో సీఈవో భరత్ కుమార్ తెలిపారు. విండో అధ్యక్షుడు శాంతీశ్వర్ పటేల్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు.

రుద్రూర్‌లో బోధన్ చేనేత సంఘం..

బోధన్ చేనేత సహకార సంఘం మహాజన సభ శుక్రవారం రుద్రూర్ బ్రాంచ్ కార్యాలయంలో ఉంటుందని మేనేజర్ నాగరాజు తెలిపారు. సంఘం అధ్యక్షుడు మోత్కురి నారాయణ అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

సీతారాముల కల్యాణ వైభోగమే..!



బోధన్ టౌన్: రామాలయంలో తాళి బొట్టును భక్తులకు చూపుతున్న అర్చకులు



బోధన్‌లో సీతారాముల కల్యాణ వేడుకకు హాజరైన భక్తులు

శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రామాలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య కల్యాణం ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం చేశారు. బోధన్ పట్టణంలోని సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలతో పాటు రూ.50 వేల నగదును ఎమ్మెల్సీ కవిత పంపించారు. ఆర్మూర్ పట్టణంలోని సిద్దుల గుట్టపై గల రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు అందజేశారు. అలాగే ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, సవిత దంపతులు తమ కూతురి పెళ్లికి వచ్చిన చదివింపులు రూ.లక్ష వెయ్యి నూట పదహార్లను సీతారాముల పెళ్లికి చదివింపుగా ఇచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



పట్టువస్త్రాలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేత రవీందర్ యాదవ్, బోధన్ ఆర్డీవో రాజేశ్వర్



రెంజల్ మండలం కందకుర్తిలో ..



కూతురి పెళ్లికి వచ్చిన చదివింపులను అందజేస్తున్న ఆర్మూర్ కౌన్సిలర్ గంగామోహన్ చక్రు దంపతులు



ఏఆర్‌పీ క్యాంప్ రామాలయంలో..



ఆలూర్‌లో..



చిన్నాపూర్ శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ నేత వినయ్‌రెడ్డి



పోతంగల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న హన్మాన్ దీక్ష స్వాములు



కమ్మర్‌పల్లిలో..



జంబి హన్మాన్ దేవాలయంలో కల్యాణ వేడుకలు



మెండోరా మండలం పోచంపాడ్ రామాలయంలో..



బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ..



నవీపేటలో..



పోచంపాడ్‌లో సీతారాముల కల్యాణ వేడుకకు హాజరైన భక్తులు



మోస్రా మండల కేంద్రంలో ..



రెంజర్లలో హాజరైన భక్తులు



పెగడాపల్లిలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు, గ్రామస్తులు



పడగల్‌లో సీతారాముల రథానికి జలాభిషేకం చేసేందుకు నీటి బిందెలతో వెళ్తున్న మహిళలు



తాళ్లరాంపూర్‌లో సీతారాముల విగ్రహాల ఊరేగింపు



శ్రీరాముడి వేషధారణలో బాలుడు మనీష్

పరిశుభ్రతలో మొదటి స్థానం రావాలి

- నమస్తే ఆర్మూర్ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు సూచనలు
- కార్మికులతో పాటు చెత్తను ఎత్తిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్: పచ్చదనం, పరిశుభ్రతలో ఆర్మూర్ పట్టణాన్ని మొదటి స్థానంలో నిలపాలని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ పట్టణంలో నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా పలు వార్డుల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో మాట్లాడి పలు సూచనలిచ్చారు. అనంతరం వారితో కలిసి రోడ్లపై సేకరించిన చెత్తను ట్రాక్టర్‌లోకి మోశారు. ప్రతి బుధవారం మున్సిపాలిటీ పరిధిలో విధిగా స్వచ్ఛ ఆర్మూర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిశుభ్రతలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అల్లకొండ భారతి

వేల్పూర్: పచ్చలనడ్కుడలో ఎమ్మెల్సీ కవిత, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన నాలుగు హైమాస్ట్ లైట్లను జెడ్పీటీసీ అల్లకొండ భారతి గురువారం ప్రారంభించారు. వీటితో పాటు వేల్పూర్‌లో ఎంపీపీ బీమ జమున, సర్పంచ్ తీగెల రాధామోహన్, అంక్సాపూర్, పడగల్, కుకునూర్, అమీనాపూర్, లక్కోర, పోచంపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, ద్యావతి వర్షిణి,వైస్ ఎంపీపీ బోజపల్లి సురేష్, ఆకుల రాజేశ్వర్, వంశీ, బీఆర్‌ఎస్ నాయకులు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు.

తాగునీటి సౌకర్యం ఏర్పాటు



ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ కవిత

ఆర్మూర్‌టౌన్: ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం చల్లని తాగునీటి సౌకర్యాన్ని గురువారం డిపో మేనేజర్ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రైవేటు వాహనాలకు ప్రయాణికులు దూరంగా ఉండాలని, ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కోరారు. ఎంఎఫ్ గంగా కిషన్, ఎస్టీఐ పారు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా జన్మదిన వేడుకలు



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రానికి సమీపంలో గల కేదారీశ్వర ఆశ్రమంలో గురువారం సాయిబాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ వేడుకలలో ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ఆధ్వర్యంలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయినాథునికి బారసాల వేసి నామకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీరహనుమాన్ యాత్రను విజయవంతం చేయాలి



మోర్తాడ్: బాల్కొండ మండల కేంద్రంలో ఈనెల 5న వీరహనుమాన్ విజయ యాత్రను నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ కార్యదక్షుడు కత్రాజి నరేందర్ తెలిపారు. మోర్తాడ్‌లోని ప్రజానిలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. హిందువులు అధిక సంఖ్యలో విజయయాత్రలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ ప్రముఖులు నాగుల పవన్‌గౌడ్, తౌట్ రాజేశ్, ముత్యాల నందిస్, అంబటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణపత్రాన్ని రద్దు చేయాలి

నవీపేట: రాంపూర్ గ్రామ సర్పంచ్ భర్త, నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. ఎల్‌కే ఫారమ్‌లోని రామాలయంలో పూజలు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక బీజేపీ నాయకులు రామకృష్ణ గ్రామంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేయగా సర్పంచ్ భర్త ప్రవీణ్ దురుసుగా ప్రవర్తించడమే గాక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని పేర్కొన్నారు. క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన ప్రవీణ్ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి సంక్షేమ పథకాలను పొందారని ఆరోపించారు. విచారణ జరిపి ప్రవీణ్ కుమార్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్, నాయకులు వంశీమోహన్, ఆనంద్, రామకృష్ణ, మైసరాధ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



భీమ్‌గల్: జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజులుగా బడా భీమ్‌గల్ కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సతీష్, అకాడమిక్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ పడిగెల సుదర్శన్ మాట్లాడారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు వారి సిలబస్‌తో పాటు సమాజ సేవలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. సేవా సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచ్ సంజీవ్, గంగాధర్ పాల్గొన్నారు.



విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

పెర్కిట్(ఆర్మూర్): పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దని డీఈవో దుర్గా ప్రసాద్ సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హైస్కూల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు పునాది అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదవడం అలవరుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగా రెడ్డి, డైరెక్టర్లు హిమారాణి, శశాంక్ పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు

రెంజల్(బోధన్): కందకుర్తిలో నిర్వహించిన కుస్తీపోటీలు రసవత్తరంగా జరిగాయి. శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తారు. రెంజల్‌లో పాటు చుట్టుపక్కల మండలాలు, మహారాష్ట్ర నుంచి కుస్తీలు పట్టేందుకు యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చివరి కుస్తీ విజేతకు రూ.15 తులాల వెండి కడియాన్ని స్థానిక సర్పంచ్ ఖలీంబేగ్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్‌లు అందించారు.

కోటగిరిలో..

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. స్థానిక ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేశారు.

గోవూర్‌లో ..

రుద్రూర్: మోస్రా మండలం గోవూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం కుస్తీ పోటీలు ఏర్పాటు చేశారు. తొలి కుస్తీ రూ.50తో ప్రారంభం కాగా ఆఖరు కుస్తీ రూ.2,500తో ముగిసింది. స్థానిక సర్పంచ్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పోచారంలో..

ఎడపల్లి(బోధన్): పోచారంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. సర్పంచ్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు.



కోటగిరిలో..



కందకుర్తిలో వెండి కడియం అందిస్తున్న సర్పంచ్, సీఐలు



గోవూర్‌లో అందజేస్తున్న సర్పంచ్ నరేందర్ రెడ్డి